ప్రజాశక్తి

బుధవారం 17 ఏప్రిల్ 2024 | 1 | అనంతపురం | శ్రీ సత్యసాయి

తాగునీటి కోసం బిందెలను క్యూలో ఉంచిన బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్‌వాసులు

తాగునీటికి కటకట..!

ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. వేసవిలో తాగునీటి ఎద్దడి తీవ్రమవుతోంది. 2023లో నెలకొన్న వర్షాభావం ఇప్పుడు నీటి ఎద్దడిపై కన్పిస్తోంది. పలు ప్రాంతాల్లో నీటి కోసం జనం అవస్థలు పడుతున్నారు. తాగునీటి సరఫరా చేయాలంటూ ఆందోళనలు సైతం చేస్తున్నారు. అనంతపురం జిల్లా గుత్తిలో వారానికి ఒక సారి నీటి సరఫరా ఉందంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి జిల్లాలో నెలకొన్న తాగునీటి ఎద్దడిపై ప్రజాశక్తి మంగళవారం నాడు క్షేత్ర స్థాయి పరిశీలన చేసింది. ఇందులో చాలా ప్రాంతాల్లో నీటి ఎద్దడి పరిస్థితులు కన్పించాయి.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి
రాయదుర్గం, పుట్టపర్తి అర్బన్, చిలమత్తూరు

అనంతపురం జిల్లాలో 31 మండలాలున్నాయి. అందులో అనంతపురం నగర పాలక సంస్థతోపాటు ఐదు మున్సిపాలిటీలున్నాయి. 575 గ్రామ పంచాయతీలు, 1068 ఆవాస గ్రామాలున్నాయి. వీటి పరిధిలో 32 బహుళార్థక ప్రాజెక్టులుండగా, 2007 రక్షిత మంచినీటి ప్రాజెక్టులున్నాయి. బహుళార్థక ప్రాజెక్టులు చాలా వరకు పెన్నోబిలం రిజర్వాయరుపై ఆధారపడి ఉండటంతో ఇందులో తగినంత నీరు నిలువ ఉంది. దీంతో ఈ ప్రాజెక్టులకు నీటి సమస్య పెద్దగా లేదు. రక్షిత మంచినీటి పథకాలు చాలా వరకు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయి. ఇందులో భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో అనేక గ్రామాల్లో నీటి సమస్య ఉత్పన్నమవుతోంది. అధికారులు మాత్రం మిగతా 3లో

నీటి సమస్యను పరిష్కరించాలని చిలమత్తూరు మండలం టేకులోడు సచివాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

- ఉమ్మడి జిల్లాలో నీటి కష్టాలు
- అడుగంటుతున్న భూగర్భజలాలు
- గొంతెండుతున్న గ్రామాలు
- గుత్తిలో నెలకోసారి..
- రాయదుర్గంలో ఐదు రోజులకోసారి సరఫరా..!
- చాలా గ్రామాల్లో పరిస్థితి దయనీయం

గుత్తిలో వారానికోసారి నీటి సరఫరా

అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాల్టీ పరిధిలో నెల రోజులకు ఒకసారి మాత్రమే మంచినీరు సరఫరా అవుతోంది. 60 వేల జనాభా ఉన్న ఈ పట్టణానికి సరిపడా నీరు సరఫరా కావడం లేదు. ఇక్కడ తాత్కాలిక నీటి సమస్య పరిష్కారం కోసం వేసిన స్పాట్ డెలివరీ ట్యాంకర్ల ద్వారా (బోర్లకు మోటర్లు బిగించి చిన్న ట్యాంకులు) వాటితోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. భూగర్భజలాలు తగ్గిపోవడంతో ఈ బోరుబావుల్లోనూ నీరు ఇంకిపోయాయి. అటువంటి చోట ట్యాంకర్ రూ.600 పెట్టి ప్రజలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ శాశ్వత నీటి పరిష్కారం కోసం ఏర్పాటు చేయాలని రూ.173 కోట్లతో చేపట్టిన తాగునీటి పథకం మధ్యలోనే అర్థాంతరంగా ఆగింది. దీంతో వేసవిలో పట్టణవాసులకు ఇబ్బందులు తప్పడం లేదు.

చిలమత్తూరులో ఎండిన బోర్లు

చిలమత్తూరు మండల వ్యాప్తంగా 12 గ్రామపంచాయతీల్లో 84 గ్రామాలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 52 వేల జనాభా ఉంది. మూడేళ్ల క్రితం సుమారు 62 గ్రామాల్లో నీటి సమస్య తలెత్తింది. రెండేళ్ల క్రితం వర్షాలు బాగా కురవడంతో ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తలేదు. దీంతో అధికారులు ఈ ఏడాది నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవడంపై నిర్లక్ష్యం చేశారు. దీంతో మండలంలోని టేకులోడు, చాగలేరు, మరసలపల్లి, శెట్టిపల్లి, చిలమత్తూరు పంచాయతీల్లో పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఇటీవలే చిలమత్తూరు పంచాయతీ పరిధిలోని లాలేపల్లి గ్రామంలో నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు పడలేదు. నీటి ఎద్దడి నివారణకు చర్యలు నామ మాత్రంగానే ఉన్నాయి.

ఓటు విలువైనది..!

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్ తెలియజేశారు. అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్‌లో స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా ఎన్నికల గుర్తులపై మహిళలకు మంగళవారం నాడు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ఓటు మిగతా 3లో

ముగ్గులను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు

కలెక్టర్ పి.అరుణ బాబు

వీడియో కాన్ఫిరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.అరుణబాబు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని విభాగాల నోడల్ అధికారులతో కలిసి సాధారణ ఎన్నికల సన్నద్ధతపై నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఈ ఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ పి.కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18న సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో అదే రోజు నుంచి అభ్యర్థుల నామినేషన్ దాఖలు ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. అన్ని నియోజకవర్గాల ఆర్వోలు అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘన జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫారం వన్ నియోజకవర్గంలోని అన్ని ప్రముఖ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. నామినేషన్ స్వీకరించడానికి ఉద్దేశించిన మిగతా 3లో

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అమిత్‌బర్దర్

బీఎస్ఎఫ్ అధికారులతో సమావేశం

అనంతపురం క్రైం : ఎన్నికల కోసం జిల్లాకు కేటాయించిన కేంద్ర సాయుధ బలగాల అధికారులతో మంగళవారం డి.పి.ఓలోని తన ఛాంబర్‌లో ఎస్పీ అమిత్ బర్దర్ సమావేశమయ్యారు. ఇందులో భాగంగా జిల్లాలో స్థానిక పోలీసులతో కలిసి బిఎస్ఎఫ్ బలగాలు నిర్వహిస్తున్న ఫ్లాగ్‌మార్చ్, రూట్ మార్చ్, వెహికల్ చెకింగ్, ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూం సెక్యూరిటీ విధులపై సమీక్షించారు. ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పించడానికి సమిష్టి విధులు కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, ఎస్ లక్ష్మీనారాయణ రెడ్డి (ఎ.ఆర్) మరియు జిల్లాకు కేటాయించిన మూడు బిఎస్ఎఫ్ కంపెనీలకు చెందిన కమాండెంట్ కె.ఎస్ నాటియల్, ఎ.సిలు ధర్మేంద్రసింగ్, సంతోష్ భట్, డి.సి ఎస్ ఎస్ శైయని, సి.ఐ లు సతీష్, కేదార్మల్ చౌదరి, సంతోష్ పాల్గొన్నారు.

'నవమి' వేడుకలకు ఆలయాలు ముస్తాబు

నార్పల : శ్రీరామనవమి వేడుకలకు మండలంలోని రామాలయాలు ముస్తాబయ్యాయి. ముఖ్యంగా మండల కేంద్రంలోని దూల్‌పేట కాలనీలో ఉన్న పురాతన రామాలయం, రెడ్డివారి వీధిలో ఉన్న ఆంజనేయస్వామి, తిక్కస్వామి ఆలయ ఆవరణలో ఉన్న రామాలయంతోపాటు మండల వ్యాప్తంగా రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాలను సర్వాంగ సుందరంగా తయారు చేశారు. ఆయా ఆలయ కమిటీల నేడు వడపప్పు, బెల్లం, పానకాలు తయారు చేసి పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. అదేవిధంగా సీతారామ లక్ష్మణ విగ్రహాలతోపాటు ఆంజనేయ స్వామి విగ్రహాలను కూడా గ్రామంలో ఊరేగించనున్నారు. కాగా పురాతన రామాలయానికి శ్రీరామనవమి వేడుకలు నిర్వహణకు టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు రూ.5వేలు, ఆకుల బాబు రూ.5వేలు విరాళంగా అందజేశారు.

తెలుగు నాటక రంగ దినోత్సవం

పామిడి : స్థానిక స్వరరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణాలయంలో మంగళవారం తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.దేవరాజు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి పురస్కరించుకుని ప్రతిఏటా ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ కళాకారుడు, పౌరాణిక భాషా పండితుడు బెస్త సుబ్రమణ్యంను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కళాకారులు పుంజా కృష్ణారావు, పరదేశీ రత్నరాజు, హనుమంతురెడ్డి, నారాయణరెడ్డి, బ్రహ్మయ్యాచారి, నాగార్జున, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పలువురు వైసిపిలో చేరిక

రాయదుర్గం/రాయదుర్గంరూరల్ : పట్టణానికి చెందిన టిడిపి నాయకులు దాసరి, ఎరుకల, ఈడిగ, బీసీ కులస్తుల 300 కుటుంబాలు మంగళవారం వైసీపీలోకి చేరాయి. ఈ సందర్భంగా పట్టణ పాలిమేరలోని పైతోటలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అలాగే మండల పరిధిలోని రాతిబావివంక గ్రామానికి చెందిన 45 కుటుంబాలు వైసీపీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి మెట్టు గోవిందరెడ్డి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో వైసిపి నాయకులు గౌని ఉపేంద్రరెడ్డి, అంపారెడ్డి, వీరభద్రారెడ్డి, బోర్‌వెల్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

'కందుకూరి'కి నివాళి

గుత్తి : పట్టణంలోని పెన్షనర్ల భవనంలో మంగళవారం ఏపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి, బళ్లారి రాఘవ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం తాలూకా ఉపాధ్యక్షులు స్వర్ణంఐ, కార్యదర్శి కె.రామ్మోహన్, అదనపు కార్యదర్శి జన్నే కుల్లాయిబాబు, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, కోశాధికారి ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే వైసిపికి ఓటు వేయాలి

ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

ప్రజాశక్తి-శింగనమల

రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. మంగళవారం మండలం బందార్లపల్లి, సలకంచెరువు, ఇరువెందుల, నాయనవారిపల్లి, ఆనందరావుపేట, నిదనవాడ, రాచేపల్లి గ్రామాల్లో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ప్రజలు పూలమాలలు వేసి సత్కరించి, డప్పులు వాయిస్తూ డ్యాన్స్ లతో స్వాగతం పలికారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వం చేసిన మేలును వారికి వివరించారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఇలానే సంక్షేమ పథకాలు రావాలంటే "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైసిపి నాయకులు

రాష్ట్రస్థాయిలో సిఎం జగన్ 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రకు వస్తున్న జన ప్రభంజనాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు భౌతిక దాడులకు పాల్పడటం సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి పై భౌతికదాడిని ఖండిస్తూనే మరోవైపు హేళనగా మాట్లాడటం అతడి వక్రబుద్ధికి నిదర్శనమన్నారు. రాష్ట్రానికి ఏదైనా మంచి జరిగిందంటే అది జగనన్న పాలనలోనే అన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ ఎడిసిసి ఛైర్మన్ తరిమెల కోనారెడ్డి, వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గల శ్రీనివాసులు, సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామిరెడ్డి, బొమ్మన భాస్కర్‌రెడ్డి, శెట్టిపల్లి నరసింహారెడ్డి, ఎంపిటిసిలు మురార్జీ, ఎస్సీ రామాంజనేయులు, మదిరేపల్లి రవీందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చిక్కల్ల బాలకృష్ణ, చాగంటి రామ్మోహన్‌రెడ్డి, చెవిరెడ్డి, సలకంచెరువు, సర్పంచులు ఆదినారాయణరెడ్డి, నాయకులు శ్రీనివాసులునాయక్ నరసాపురం రఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రభుత్వ కార్యాలయాల వద్ద వైసిపి ప్రచారం

ఎన్నికల ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

గుత్తి : పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద వైసిపి నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. న్యాయస్థానాల ప్రాంగణం, సబ్ రిజిస్టర్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయాల వద్ద న్యాయవాదులు, అధికారులను కలిసి వైసిపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైసిపి పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరా, డోన్ నియోజకవర్గ వైసిపి ఎన్నికల పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ వచ్చాక ప్రతి ఇంటికీ సంక్షేమం చేరిందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి, ఎంపీగా ఎం.శంకర్‌నారాయణను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వి.వరదరాజులు, ఎన్.ఫారూఖ్, అరవిందబాబు, నరేష్, నాయకులు గురుప్రసాద్ యాదవ్, ఎం.రంగస్వామి, డి.షఫీ, అరుణ్‌కుమార్, అబ్దుల్, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన

వజ్రకరూరు : ఉరవకొండ పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.నాగరంగయ్య ఆధ్వర్యంలో మంగళవారం చిన్న ముష్టూరు, రాకెట్ల గ్రామాల్లో వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఉదయం 10 నుంచి 4 గంటల మధ్య ఎండలో తిరగరాదన్నారు. అలా తిరిగిన వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎక్కువ సమయం ఎండలో పనిచేయడం వలన శరీరంలో నీరంతా చెమట రూపంలో వెళ్లిపోవడం శరీరం నిర్జలీకరణ కు గురై వడదెబ్బ తగులుతుందన్నారు. అధిక జ్వరం, తలనొప్పి, మగతగా ఉండటం, అధిక దాహం వేయడం, తూలుతూ నడవడం వంటి లక్షణాలు కనిపిస్తే వడదెబ్బలా భావించి వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. వేసవిలో బయట తిరిగేటప్పుడు వెంట నీరు తీసుకెళ్లాలని, తలకు టోపీ, రుమాలు ధరించాలన్నారు. నల్లటి దుస్తులు ధరించరాదన్నారు. తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలని, మద్యపానం, ధూమపానం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఎస్ శేఖర్, సిహెచ్ఒ హిమబిందు, ఏఎన్ఎంలు హేమలత, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు ఏర్పాట్లు : కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ ఆదివారం నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావెల్ అకాడమీ ఎగ్జామ్ -1, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-1, 2024 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలో 2 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 323 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూఏ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, మెయిన్ బిల్డింగ్‌లో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రంలో కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ - 1, 2023కి సంబంధించి మూడు సెషన్లలో పరీక్షలు జరుగుతాయన్నారు. పేపర్ - 1 మ్యాథమెటిక్స్ ఉదయం 10 నుంచి 12:30 గంటల వరకూ, పేపర్ -2 జనరల్ ఎబిలిటీ టెస్ట్ మధ్యాహ్నం 2 నుంచి 4:30 గంటల వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల కోసం అవసరమైన అన్ని రకాల అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జేసీ సిఇఒ వైకోమ్ నిదియాదేవి, కమిషనర్ మేఘస్వరూప్, అడిషినల్ ఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఎఒ అంజన్‌బాబు, డిఎంహెచ్ఒ ఇబి.దేవి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఇ సురేంద్ర, ఏడీ వివేకానందస్వామి, అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు 'అనంత'ను బహుమతిగా ఇద్దాం

టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో నాయకులు

మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం అర్బన్ శాసనసభ, పార్లమెంట్ నియోజకవర్గం స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇద్దామని అనంతపురం అర్బన్ నియోజకవర్గం టిడిపి ఎన్నికల పరిశీలకులు రమణారెడ్డి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణలు తెలిపారు. మంగళవారం నాడు అనంతపురం అర్బన్ నియోజకవర్గం టిడిపి విస్తృత స్థాయి సమావేశాన్ని బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో టిడిపి నగర అధ్యక్షుడు మారుతి కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అందరూ ఐక్యంగా పని చేసి ఎన్నికల్లో విజయం సాధించేలా పని చేయాలని సూచించారు. ఎన్నికల్లో వైసీపీ నాయకులు చేసే దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్యకర్తలంతా ఐదేళ్ల పాటు అధికార పార్టీ దౌర్జన్యాలను ఎదుర్కొంటూ పోరాడారని, మరో 25 రోజుల పాటు ఈ పోరాటం కొనసాగించి టిడిపి జెండాను ఎగురవేద్దామన్నారు. ఎక్కడ బెదిరింపులు ఉన్నా తమ దృష్టి తీసుకుని రావాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్నికల పరిశీలకులు రమణారెడ్డి, జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు భవాని రవికుమార్, పెండ్యాల శ్రీలత, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి నాయిబ్రాహ్మణుల చేరిక

నగరంలోని పలువురు నాయిబ్రాహ్మణులు టిడిపిలో చేరారు. టీడీపీ నాయిబ్రాహ్మణ నగర అధ్యక్షుడు కడియాల కొండన్న ఆధ్వర్యంలో వంద మంది నాయిబ్రాహ్మణులు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ దగ్గుపాటి ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వరూప, ముక్తియార్, విశాలాక్షి, దేవళ్ల మురళి, సైపుద్దీన్, ఫిరోజ్, సరిపూటి రమణ, గోపాల్ గౌడ్, గుర్రం నాగభూషణం, డిష్ నాగరాజు, రాజారావు, మార్కెట్ మహేష్, వన్నూరు, స్వప్న, సంగా తేజస్విని, విజయశ్రీ, బల్లా పల్లవి, బిజెపి నాయకులు అమర్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ మంగళవారం సాయంత్రం నగరంలోని 41, 45, 47వ డివిజన్‌లలో పర్యటించారు. ఆయా వార్డుల ఇన్‌ఛార్జులు దలవాయి పెద్ద మారెప్ప, సిమెంటు పోలన్న, దలవాయి వెంకట నారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేశారు.

పాలిటెక్నిక్ విద్యతో బంగారు భవిష్యత్తు

ప్రజాశక్తి-వజ్రకరూరు

పాలిటెక్నిక్ విద్య ద్వారా విద్యార్థులు బంగారు భవిష్యత్తు నిర్మించుకోవచ్చని విశ్రాంత ప్రిన్సిపాల్ బి.నారాయణరావు సూచించారు. మంగళవారం ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ అష్రాఫ్ అలీ అధ్యక్షతన వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన 42 మంది ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు రాయల్ ఎన్‌ఫీల్డ్ అకాడమీ ఫర్ టెక్నికల్ స్కిల్స్‌లో ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. మరో సివిల్ డిప్లొమా సివిల్ ఇంజనీర్ విద్యార్థి మేఘ ఇన్ఫ్రా స్ట్రక్చర్ లిమిటెడ్ ఉద్యోగానికి ఎంపికైనట్లు చెప్పారు. వీరిని కళాశాల వార్షికోత్సవం సందర్భంగా కళాశాల శిక్షణ, ప్రాంగణ నియామకాల అధికారి ఎస్ అలీహుస్ హుస్సేన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ ఆఫ్ మెకానికల్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ, ఇఇఇ శాఖాధిపతి వై.సురేష్‌బాబు, జెడ్ మోసెస్, రవీంద్రనాథ్, పి.చంద్రం బాబు, పి.అనిల్, పివి చైతన్యరెడ్డి, వి.సాయిదీప్, జి.రాజేష్‌కుమార్, ప్రేమలత, దివ్య, పి.రామానాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Junior Civil Judge : GOOTY.
O.S. No. 340/2019

Between:
U. Raja Reddy, S/o. U. Dasi Reddy
Talupula (V & M), Satya Sai Dist **- Plaintiff**
And
K. Manohar Gupta, S/o. K. Pedda Achaiah
Main Bazar, Gooty (V & M), Ananthapuramu. **- Defendent**

Summons of the Defendent

K. Manohar Gupta S/o. K. Pedda Achaiah Resident, Main Bazar, Gooty (V and M) Ananthapuramu Dist.

పై నెంబరు దావాలో O.S. No. 340/2019 లో ప్రతివాది అయిన మీరు హాజరు నిమిత్తం 25-4-2024 ఉదయం 10:30 ని॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు అని తెలుపడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 25-04-2024

B. Jayarami Reddy
Advocate
GOOTY.

In the Court of the Hon'ble Prl. Distict Judge: ANANTHAPURAMU.
EP.No. 304/2023 in A.A. No. 262/2019

Between:
M/s. Shriram Transport Finance Company Ltd.,
Kadiri Branch **... D.H.R/clainnant**
And
1. N. Venkata Siva Reddy
2. Rosin Nagendra
... Respondents / JDr No. 1G2

Judgement Defition No.1

N. Venkata Siva Reddy,
S/o. Nagireddy Gari Gangi Reddy
Aged 39 Years, H.No. 13-24
Basireddypalli (Village)
Reddypalli (Post) Patnam (Mandal)
Ananthapuramu (Dist.)

Judgement Defetion No.2

Rosin Nagendra, S/o. R. Siddappa
age 45 years, H.No.1-618-A,
Near Government Hospital, Mudigubba (Town),
Ananthapuramu (Dist.)

ప్రతివాదులకు దావా సమను

అర్జీదారుడు A.A.No. 262/2019 లో డిక్రీని అమలు నెరవేర్చుటకు గాను అర్జీ దాఖలు చేసుకొన్నాడు. సదరు డిక్రీని నెరవేర్చుటలో మిమ్ములను సివిల్ చెరసాలకు ఎందుకు పంపకూడదో, ఆ కారణమును చూపుటకు, ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల Dt. 19-04-2024 ఉదయం 10-30 గం॥లకు పై కోర్టు నందు, మీరు స్వతహాగా కానీ, మీ వకీలు ద్వారా కానీ హాజరై, మీ ఆక్షేపణలను తెలుపుకొనవచ్చును. లేనియెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానము చేయబడును.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 19-04-2024

D. Malleswara Reddy
Advocate for D.H.R/Claint
ANANTHAPURAMU.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: TADIPATRI
O.S. No.: 304/2023

Between:-
K. Subba Ramaiah S/o Late S. Subba Rayudu, Hindu, aged about 61 years, business, residing in D.No.2/541-2, Gunuga Veedhi, Tadipatri Town & Mandal, Ananthapuramu (Dist.) Cell No. 6303168606 **..Plaintiff**
And
S Vijay Kumar S/o. S. Chinna Subbaiah, Hindu, aged about 45 years, business, residing in D.No.11/331, Main Bazar, Tadipatri Town & Mandal, Ananthapuramu District. Cell No. 7013035203 **...Defendant**

To,
Sunku Vijay Kumar S/o S. Chinna Subbaiah, residing in D.No. 11/331, Main Bazar, Tadipatri Town & Mandal, Ananthapuramu District.

దావా సమన్లు

ఈ దావాలో promissory note బాకీ పరిహారం నిమిత్తం అర్జీదారుడు తమరిపై పై దావా దాఖలు చేసి తమరి హాజరు కొరకు తమరికి పై కోర్ట్ ద్వారా సమన్లు జారీ చెయ్యుటకు ఈ పత్రికా ప్రకటన జారీ చెయ్యడం జరిగినది. కావున తమరు 10-05-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయంగా కానీ (లేదా) న్యాయవాది ద్వారా కానీ పై కోర్ట్ వారి ఎదుట హాజరై తమరి వాదనలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(పై కోర్ట్ వారి ఆదేశాల ప్రకారం)

ఇట్లు :
(యం. సతీష్ కుమార్)
అర్జీదారుడి తరపు న్యాయవాది, తాడిపత్రి సెల్: 9966195400

ప్రకటన

అనంతరం జిల్లా తాడిపత్రి పట్టణానికి చెందిన దూదేకుల కమాల్ యావత్ మందికి తెలియజేయదం ఏమనగా, మా క్లైంట్ దిగన తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తి పైన దుదైకూల కుమారుడు కమాల్ భాష గారికి మారిగేజ్ మంజారు చేయుచున్నారు. అట్టి ఆస్తి యొక్క Item No. 1 ఒరిజినల్ లింపు రిజిష్టరు విరయ దస్తా - వేజు నెంబరు 90/1983, తేదీ 17/3/1983 సం" పోయినది. ఈ ఆస్తిపైన ఏమైనా క్లైములు, అభ్యంత - రములు, ఆదా ఆక్టేషణలు ఉన్న మెడల ఈ ప్రచురణ వెలువడిన వారం రోజుల లోపల దిగువ తెల్సిన అడ్రస్సుకు తెలియజేయగలరు, అట్లు తెలియపరచని మేడల దిగువ ఆస్తిపైన ఎటువంటి క్లైములు అభ్యంతరములు. ఆక్షేపణలు లేవని నిర్ధారించుకోబడును.

తూర్పు, పడమర - 52 అడుగులు లేక 15.86 మీటర్లు.
ఉత్తరం, దక్షిణం - 11 '/ అడుగులు లేక 3.50 మీటర్లు.
ఈ కొలతలతో 598 చ.అ.లు గల ఆర్.సి.సి. పై కప్పు కలిగిన ఇల్లునూ్నా ఈ ఇంటి పై వున్న 1వ ఫ్లోర్కు కొలతలు.
తూర్పు, పడమర - 44 అడుగులు లేక 13.42 మీటర్లు.
ఉత్తరం, దక్షిణం - 11 '/ అడుగులు లేక 3.50 మీటర్లు.
ఈ కొలతలు గల 1వ ఫ్లోరునూ్నా, మరియు 2వ ఫ్లోర్కు కొలతలు.
తూర్పు, పడమర - 42 అడుగులు లేక 12.81 మీటర్లు.
ఉత్తరం, దక్షిణం - 11 '/ అడుగులు లేక 3.50 మీటర్లు.
ఈ కొలతలు గల 2వ ఫ్లోరునూ్నా యీ ఫ్లోరుకు వెనుక రేకుల షెడ్డుకు కొలతలు.
తూర్పు, పడమర - 10 అడుగులు లేక 3.05 మీటర్లు.
ఉత్తరం, దక్షిణం - 11 '/ అడుగులు లేక 3.50 మీటర్లు.
ఈ కొలతలు గల రేకుల షెడ్డునూ్నా, ఈ వివరములు గల ఇల్లు, మహడీలు.

ఈ ఇంటికి అమర్చబడిన కరెంటు మీటరునూ్నా, మీటరు డిపాజిట్టుతోనూ్నా, ఈ ఇంటికి తూర్పు దిశ గోడ పూరానూ్నా, ఉత్తరము, దక్షిణ దిశల గోడలలో అర్ధ భాగంతో సహా. ఈ ఇల్లు తాడిపత్రి గ్రామ పొలంలోని సర్వే 444-ఇ నెంబరులోనిది. ఈ ఇల్లు ప్రభుత్వము వారిచే అసైన్ చేసిన బయలులో కట్టబడలేదు. మార్కెట్ వాల్యూ స్టేట్మెంట్ 3 రూలు పకారం చ.గ.1కి రూ.5,500/-లు. ఈ ఆస్తి మదింపు రూ.27,30,000/-లు

న్యాయమూర్తిని సన్మానిస్తున్న న్యాయవాదులు

న్యాయమూర్తికి సన్మానం

ప్రజాశక్తి -సోమందేపల్లి

పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న ఎం.శంకరరావు ఇటీవల అనంతపురానికి బదిలీ అయ్యారు. ఈసందర్భంగా మంగళవారం నాడు కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు జడ్జిని ఘనంగా సత్కరించారు. జడ్జి శంకరరావు మాట్లాడుతూ అందరి సహకారంతో తన బాధ్యతను విజయవంతంగా పూర్తి చేశానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ముజిబ్ పసపుల సయ్యద్, రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు, నాగిరెడ్డి, హరి, జావేద్, గంగి నాయక్, సాయి ప్రేమ, ఏపీపీ నగేష్ పాల్గొన్నారు.

కూటమిదే అధికారం

మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్

పెనుకొండ : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి విజయం ఖాయమని ఆ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీలతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్బాల్‌కు ముస్లిం,మైనార్టీ నాయకులు, పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భర్త వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ పెనుకొండలో సవితమ్మ గెలుపు ఖాయం అన్నారు. చంద్రబాబు నాయుడు ముస్లిములపై ఎంతో ప్రేమగా ఉన్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీ సంక్షేమానికి నిధులు ఖర్చు చేయలేదన్నారు. ముస్లిం మైనార్టీల అభివద్ధి టిడిపి తోనే సాధ్యమన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలు పూర్తిగా నాశనం అయ్యాయని ఆరోపించారు. అనంతరం పలువురు ముస్లింలు ఇక్బాల్ సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు.

హోటల్‌లో పేలిన గ్యాస్ సిలిండర్

యువతి సజీవ దహనం - ప్రాణాలతో బయటపడిన తల్లి

ప్రజాశక్తి-అనంతపురం

ప్రమాదం నుంచి బయట పడిన మృతురాలి తల్లి

మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం తీవ్ర విషాధ ఘటన చోటు చేసుకుంది. జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ హోటల్‌లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో బీఎస్సీ నర్సింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న ప్రత్యూష(20) ఘటనా స్థలంలోనే సజీవ దహనం అయ్యింది. ఆమె తల్లి జ్యోతి ప్రాణాలు నుంచి బయటపడినది. జ్యోతి వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయ్యింది. వెంటనే చీర అంటుకుంది. అక్కడ పెట్రోల్ సీసాలు ఉండడంతో మంటలు మరింత చెలరేగాయి. మంటలు వ్యాపించిన చోట విద్యార్థిని ప్రత్యూష ఉండడంతో బయటకు రాలేక కాలిబూడిదయ్యింది. ప్రమాదం విషయం తెలుసుకున్న ఆత్మకూరు సిఐ శివరాముడు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక యంత్రం ద్వారా మంటలను అదుపు చేశారు, సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శివ రాముడు తెలియజేశారు.

గుత్తి ఆర్ఎస్‌లో చోరీ

దొంగలు తెరిచిన బీరుబా

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎస్ లో ఉన్న అయ్యప్ప కాలనీలో సోమవారం రాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. కాలనీకి చెందిన కొలిమి బాషా కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిపైన నిద్రించారు. గమనించిన గుర్తు తెలియని దుండగులు లోనికి చొరబడి బీరువాను బద్దలుకొట్టి అందులోని రూ.38 వేల నగదు, రెండు బంగారు ఉంగరాలు, జత కమ్మలను అపహరించుకెళ్లారు. ఉదయాన్నే నిద్ర లేచిన బాషా కుటుంబం చోరీ ఘటనను గమనించి లబోదిపోమన్నారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

బెలుగుప్ప : ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రం శివారుల్లో ముళ్లపొదల మధ్య ఏర్పాటు చేసుకున్న నాటుసారా స్థావరాలపై ఎస్ఐ శివ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో మంగళవారం దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా 300 లీటర్లు బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే ఐదు లీటర్లు నాటుసారాను స్వాధీనం చేసుకుని వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా నాటుసారా తయారు చేసినా.. విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కడపలో కదిరి విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణానికి చెందిన సుల్తానా అనే విద్యార్థిని కడపలో ఆత్మహత్యకు పాల్పడింది. సుల్తానా యోగివేమన యూనివర్సిటీ (వైవీయూ)లో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ చేస్తోంది. ఈ మేరకు ఆమె మంగళవారం తను ఉంటున్న హాస్టల్ గదిలో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - మడకశిర

నియోజకవర్గ పరిధిలోని రొళ్ల మండల కేంద్రం లో పలు సర్వే నెంబర్లలో లే అవుట్లు వేసి చీటింగ్‌కు పాల్పడిన సోమశేఖర్ అనే నిందితుడి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రొళ్ల కేంద్రంలోని ఆగలికి వెళ్లే జాతీయ రహదారి పక్కన 186-1 సర్వే నెంబర్‌లో 1.83 ఎకరాలు, 187-3ఎ సర్వే నెంబర్‌లో 0.84 ఎకరాలు, 187-4ఎ సర్వే నెంబర్‌లో 0.86 ఎకరాలు మొత్తం 3.53 ఎకరాల్లో లక్ష్మినారాయణ, సోమశేఖర్ అనే వ్యక్తులు లే అవుట్ వేశారన్నారు. ఈ ప్లాట్లను పలువురికి అగ్రిమెంట్ చేసి వారి నుంచి నగదు తీసుకోవడం తోపాటు మొత్తం 3-53 ఎకరాల లేఅవుట్‌ను లక్ష్మినారాయణకు తెలియకుండా సోమశేఖర్ ఇతరుల పేరిట హిందూపురంలో రిజిస్ట్రేషన్ చేయించి చీటింగ్‌కు పాల్పడ్డాడని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. లక్ష్మి నారాయణ పిర్యాదు మేరకు బెంగళూరులోని ఇస్రో కంపెనీ లో ఇంజనీరింగ్ గా పని చేస్తున్న సోమశేఖర్ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ చెప్పారు.

మట్కా బీటర్...

లేపాక్షి: మండల కేంద్రంలో మట్కా రాస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ గోపీ తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం లేపాక్షి గ్రామంలో మట్కా రాస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 4,140రూపాయలు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

అనంతపురం క్రైం : స్థానిక త్రీటౌన్ సి.ఐ ధరణీ కిశోర్, ఎస్ఐ గోపాలుడు ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం దాడులు నిర్వహించి మద్యాన్ని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కళావతమ్మ కాలనీకి చెందిన చెడిపోతుల యోగానంద్ మద్యాన్ని తరలిస్తుండగా నగరంలోని నీలిమ కూడళి వద్ద పట్టుకుని 50 మద్యం బాటిళ్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పుట్లూరు : ద్విచక్ర వాహనం ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలైన ఘటన మంగళవారం మండల పరిధిలోని అరకటివేముల గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. అరకటవేముల గ్రామ సమీపంలోని సున్నపు బటీ దగ్గర ఆటో బైకు ఎదురెదురుగా ఢీకొంది. దీంతో రంగినేపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ సిద్ధయ్య గాయపడ్డాడు. వెంటనే ఆసుపత్రికి తరలించారు.

మొదటి పేజి తరువాయి

తాగునీటికి కటకట..!

జిల్లాలో ఎక్కడా పెద్దగా నీటి సమస్యలేదని చెబుతున్నారు. రవాణా ద్వారా అందిస్తున్న గ్రామాలు కూడా ఏవీ లేవని అంటున్నారు.

సత్యసాయి జిల్లాలో 180 గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీరు

సత్యసాయి జిల్లాలో 32 మండలాలున్నాయి. 458 గ్రామ పంచాయతీలు, ఆరు మున్సిపాలిటీలున్నాయి. 2215 ఆవాస గ్రామాలున్నాయి. వీటి పరిధిలో మొత్తం 14 బహుళార్థక రక్షిత మంచినీటి పథకాలు ఉండగా, 4880 రక్షిత మంచినీటి పథకాలున్నాయి. రక్షిత మంచినీటి పథకాల్లో అత్యధికంగా బోరుబావులే ఉన్నాయి. ఇక్కడ భూగర్బ జలాలు పడిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమవుతోంది. జిల్లాలో గోరంట్ల, అగళి, మడకశిర, గుడిబండ, రొళ్ల ,తనకల్లు మండలాల్లో తీవ్రమైన నీటి సమస్య ఉంది. ఇక్కడ సుమారు 180 గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు.

రాయదుర్గంలో ఐదు రోజులకు ఒకసారి

రాయదుర్గం ద్వితీయ శ్రేణి పురపాలక సంఘం. జనాభా 75వేలు. తలసరి 100 లీటర్ల చొప్పున రోజుకు 7.5 ఎమ్మెల్ డి (మిలియన్ లీటర్స్ పర్ డే) నీరు అవసరం. డాక్టర్ వైఎస్ఆర్ రక్షిత త్రాగునీటి పథకం తో పాటు ఇతర తాగునీటి పథకాలు అన్నీ కలిపి సగటున రోజుకు 9.25 ఎంఎల్ డి నీటిని సరఫరా అవుతున్నాయి. ఈ మున్సిపాల్టీలో ఐదు రోజులకు ఒకసారిగానీ నీళ్లు రావడం లేదు. కణేకల్ వద్ద వేసిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ఉన్నప్పటికీ అందులో తగినంత నీరు లేదు. 3025 మిలియన్ లీటర్ల నీరు నిలువ చేసే సామర్థ్యమున్న ఈ సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో ప్రస్తుతం 1500 మిలియన్ లీటర్లు మాత్రమే నిలువ ఉంది. ఈ నీరు వచ్చే జులై వరకు రావాల్సి ఉన్నందున నీటిని విడతల వారీగా రాయదుర్గం పట్టణంలోని కాలనీలకు విడుదల చేస్తున్నారు. ఈ లెక్కన ఒక్కో ప్రాంతానికి నాలుగైదు రోజులకు ఒకసారి నీరొస్తోంది. పైతోట, వాల్మీకి నగర్, అంబేద్కర్ నగర్, కోతి గుట్ట, మోడల్ కాలనీ, భంభం స్వామి లేఅవుట్, గౌడలేఅవుట్, మల్లాపురం లేఅవుట్, ఇందిరమ్మ కాలనీ, ముత్రాసు కాలనీ, శివారు కాలనీల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. పురపాలక సంఘానికి చెందిన రెండు ట్యాంకర్ల ద్వారా నీటి ఎద్దడి గల ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నా అవి ప్రజల అవసరాలకు సరిపోవడం లేదు.

ప్రతి రోజూ నీటి కష్టాలే..

బొమ్మనహాల్ : మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామంలో నెలరోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదు. నీటి కష్టాలను పరిష్కరించే దిశగా అధికారులు కూడా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఉగాది, రంజాన్ పండుగ రోజుల్లో సైతం ఈ గ్రామస్తులు నీటి కష్టాలతో అల్లాడిపోయారు.

ఓటు విలువైనది..!

హక్కుపై అవగాహన కల్పించారు. 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో బాధ్యతగా ఓటు వేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం మరింత పెరగాలన్నారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో, సరిహద్దు గ్రామాల్లో ప్రజలు ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ముగ్గుల పోటీల్లో 80 మందికిపైగా మహిళలు పాల్గొన్నారు. ఓటు హక్కు విలువను తెలిసేలా ముగ్గులను వేసిన వాటిలో మొదటి బహుమతిని పార్వతి, రెండవ బహుమతిని ఉమ, మూడవ బహుమతిని చంద్రిక బృందం గెలుచుకుంది. వీరికి కలెక్టర్ నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి.వెంకటేష్, జడ్పీ డిప్యూటీ సీఈవో లలితాబాయి, మెప్మా పీడీ విజయలక్ష్మి, తహశీల్దార్ శివరామిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు

గదిలో 360 కోణంలో పనిచేసే సీసీ కెమెరా అమర్చాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు మూడు వాహనాల్లో వచ్చేందుకు అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి అభ్యర్థితో పాటుగా మరో నలుగురు మొత్తం ఐదు మంది రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి రావొచ్చన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియకు సంబందించిన కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం నమోదు చేసుకున్న వారందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈనెల 17 ,18వ తేదీల్లో జిల్లాకు ఎన్నికల అబ్జర్వర్లు రానున్నారని, అందుకు సంబంధించిన అన్ని ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, మడకశిర నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్, పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖతో పాటు ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని మాంగల్యషాపింగ్‌మాల్‌లో అగ్నిప్రమాదాలు వాటి నివారణ, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి ఎం.రాజు మాట్లాడుతూ ప్రజలకు అర్థవంతమైన రీతిలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

హిందూపురం : జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం అగ్నిప్రమాదాలపై పట్టణంలోని చైతన్య పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అగ్ని మాపక అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలను ఎలా నివారించాలో డెమో ద్వారా చూపించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఒ ప్రభాకర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - రొద్దం

మండలంలోని నల్లూరు పంచాయతీలో నల్లూరు, కళ్లకుంట, గ్రామాలకు చెందిన పలువురు వాలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. బి.ఇ.వనరసింహులు, ఎన్.సాయికిరణ్, ఎస్ .నరేష్, ఏ.హరీష్, జి.వెంకటలక్ష్మి తదితరులు తమ రాజీనామా పత్రాలను ఇన్‌ఛార్జి ఎంపీడీవో కేశవరెడ్డికి అందజేశారు.

తలుపుల : మండలంలోని ఓబుల్ రెడ్డి పల్లి గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న ఐదుగురు వాలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు మమత, వెన్నెల, కావ్య, అంజినమ్మ, బాలాజీలు వైసిపి మండల కన్వీనర్ ఫయాజ్ ఆధ్వర్యంలో రాజీనామా చేశారు.

18న క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

ప్రజాశక్తి-హిందూపురం

ప్రపంచ నోటి ఆరోగ్య మాసోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 18న స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాల దంత విభాగంలో ఉదయం 10 గంటల నుంచి నోటి క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసినట్లు మెడికల్ సూపరింటెండెంట్ లింగన్న, దంత వైద్యులు విజయ్ బాబు, ఆయిషా తబస్సుమ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ సమాజంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల ప్రపంచంలో సంవత్సరానికి లక్షలాది మంది నోటి క్యాన్సర్‌కు బలవుతున్నారన్నారు. నోటి క్యాన్సర్ గుర్తించే ప్రత్యేక పరికరంతో వెంటనే క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని హిందూపురం పట్టణంతో పాటు పరిసరప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సదరన్‌లో స్వల్ప మార్పులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 18 న గురువారం జరిగే సదరన్ క్యాంపులో స్వల్ప మార్పులు చేసినట్టు కదిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. హుసేన్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గురువారం కంటికి సంబంధించిన సదరన్ క్యాంపు 22 వ తేదీ సోమవారానికి మార్చినట్టు తెలిపారు. కావున రోగులు కంటికి సంబంధించిన సదరన్‌లో మార్పును గమనించాలని ఆయన సూచించారు. మిగతా వ్యాధులకు సంబంధించిన సదరన్ యథావిధిగా జరుగుతుందని చెప్పారు .

నేడు కురుబల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి -పెనుకొండ రూరల్

పట్టణంలోని మడకశిర రోడ్డులో బుధవారం మధ్యాహ్నం నిర్వహించే కురుబల ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గంలోని కురుబలు తరలిరావాలని ఆ సామాజిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి కార్యాలయం సమీపంలో నిర్వహించే ఈ సమావేశంలో కూటమి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి.కె పార్థసారథిని, ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను అభినందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, రామకృష్ణ, వెంకటరాముడు, రవికుమార్, రామాంజనేయులు, వీరచిన్న, ముత్యాలప్ప, ఆదినారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

వేసవిలో జిల్లాలో ఎక్కడ నీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి వేసవిలో తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపుతూ వేసవిలో ఎలాంటి నీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలో 153 గ్రామాల ఆవాసాలలో తాగునీటి సరఫరాకు 415 ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన నీటి సంరక్షణ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. కూలీలు పనిచేసే ప్రదేశంలో తగిన తాగునీరు, వంట సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మల్లికార్జున, డ్వామా పీడీ విజయేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్

కలిసికట్టుగా పనిచేద్దాం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి పనిచేస్తూ తమ అధినేత పవన్ కల్యాణ్ పిలుపు మేరకు కూటమి అభ్యర్థి విజయవానికి కృషిచేద్దామని జనసేన నాయకులు అరిగెల భాస్కర్‌రాయల్ పిలుపు నిచ్చారు. జనసేన పార్టీలోకి చేరిన తరువాత మొదటి సారిగా ఆయన మంగళవారం పట్టణానికి చేరుకున్నారు. ఈ సం దర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రాయల్ మాట్లాడుతూ ధర్మవరం నియోజవర్గ వ్యాప్తంగా అందరిని కలుపుకుని జనసేన అభివృద్ధి కోసం తమవంతు కృషిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కావేటి మల్లికార్జున, నాగ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిని సాగనంపుదాం : టిడిపి

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పార్థసారధి

ప్రజాశక్తి గోరంట్ల

వచ్చే ఎన్నికల్లో వైసిపిని అధికారం నుంచి సాగనంపుదామని టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు సవితమ్మ, పార్థసారథి పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు మండలంలోని మలసముద్రం, కోరేవాండ్లపల్లి, పూల చెట్లపల్లి, బూదిలివాండ్లపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు గ్రామాల అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను సవితమ్మ పార్థసారధి ఇంటింటికి వెళ్లి ఓటర్లకు వివరించారు. జగన్ సైకో పాలనకు చమర గీతం పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్, అశ్వత్ రెడ్డి, సువర్ణ, అమర్నాథ్ రెడ్డి, వేణు, జయరాం, శ్రీనివాసులు, నీలకంఠారెడ్డి, దాసయ్య, రాజారెడ్డి, ఉత్తమ్ రెడ్డి, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో 20 కుటుంబాలు చేరిక : మండలంలోని గుంటుపల్లిలో వైసిపికి చెందిన 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో అభ్యర్థి సవితమ్మ వారికి పార్టీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. వెంకట శివారెడ్డి, నరసింహారెడ్డి, రాజారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఈశ్వరయ్య, రామచంద్ర తదితరులు పార్టీలో చేరారు

'జయహో బీసీ'తో బీసీలకు భరోసా

ప్రజాశక్తి - మడకశిర

బీసీలకు భరోసా ఇచ్చేందుకే జయహో బీసీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కుంచిటి ఒక్కలిగ రాష్ట్ర కన్వీనర్ వి.ఎం. పాండురంగప్ప తెలిపారు. మాజీ ఎంపిపి అశ్వర్థామప్ప అధ్యక్షతన మండలంలోని హరేసముద్రం పంచాయతీలో బీసీ నాయకులతో కలిసి జయహో బీసీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.ఎం. పాండురంగప్ప మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత టీడీపీదేనని అన్నారు. 34శాతం ఉన్న రిజరేషన్లను 24శాతానికి తగ్గించి జగన్‌రెడ్డి బీసీలకు అన్యాయం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజినేయులు, క్రిష్ణప్ప, హనుమంతే గౌడ్, నరేష్, శ్రీరామ్‌గౌడ్, నర్సీగౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - మడకశిర

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ నియోజకవర్గ పరిధిలోని హరే సముద్రం పంచాయతీ పరిధిలోని గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భక్తరపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కుంచిటి ఒక్కలిగా రాష్ట్ర కన్వీన వి.ఎం. పాండురంగప్ప, మాజీ ఎంపీపీలు ఆదినారాయణ, వద్దామప్ప, బొజ్జప్ప, రమేష్, మంజునాథ్ గౌడ్, హనుమంత గౌడ్, నరేష్, ఎస్.ఎం. కృష్ణప్ప, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న డాక్టర్ సునీల్‌కుమార్

ధర్మవరం టౌన్ : టీడీపీ పాలనలోనే మహిళల అభివృద్ధి సాధ్యమని 25వ వార్డు టీడీపీ ఇన్‌ఛార్జి భీమనేని ప్రసాద్‌నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం టీడీపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాసంస్థల ఫ్లెక్సీలను తొలగించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - కదిరి అర్బన్

విద్యాసంస్థల అడ్మిషన్ల, ప్రచార బ్యానర్లను తొలగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మునిసిపల్ కమిషనర్‌కి మంగళవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ ఫ్లెక్సీలు ద్వారా ముందస్తు ప్రచారాలు నిర్వహిస్తున్నారని అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఎలాంటి ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహించకూడదని నిబంధన ఉన్నప్పటికీ అనంతలక్ష్మి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, బీరం విద్యా సంస్థల యాజమాన్యం ప్రచారాలు నిర్వహిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్, నాయకులు మహేంద్ర, విజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ఎన్నుకుందాం

బుక్కపట్నం : ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకుందామని వైసిపి సీనియర్ నాయకులు దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో వైసిపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నాగలక్ష్మి రాజు, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి తండా, బిసి, ఎస్సీ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, జడ్పిటిసి లక్ష్మీనరసమ్మ, తిరుపాల్ నాయక్, కన్యాకుమారి మురళి,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో కేటాయిం చిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని ఆర్డీవో వెంకటశివరామిరెడ్డి సూచించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశపు భవనంలో మంగళవారం సెక్టార్ ఆఫీసర్లకు, రూట్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గోనుగుంట్ల అనుచరుల ఎన్నికల ప్రచారం

బత్తలపల్లి : రాబోయే సార్వత్రిక ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణను గెలిపించాలని కోరుతూ సూరి అనుచరులు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు వారు మంగళవారం మండలంలోని రాఘవంపల్లి, ఈదుల ముష్టూరు, సంజీవపురం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ మేరకు వారు మాజీ ఎంపిపి జక్కంపూటి సత్యనారాయణను ఆయన స్వగృహంలో కలిసి గోనుగుంట్లకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకులేటి వీరనారప్ప, వెంకటేశ్వరచౌదరి, మంజునాథ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

కొత్తచెరువు రూరల్ : కొత్త చెరువులోని శ్రీ చైతన్య పాఠశాలలో పలువురు విద్యార్థులు ఇటీవల నిర్వహించిన జాతీయ ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరచారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభా విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సుబ్బారెడ్డి అభినందించారు. లెవెల్ టు ఫలితాలలో ఐదవ తరగతి విద్యార్థి మహమ్మద్ సమీర్ మొదటి బహుమతిగా లెనోవా టాబ్ అందుకున్నాడు, నేహా, లాలిత్యకు రెండవ బహుమతి 40 మంది విద్యార్థులకు ఐదవ బహుమతి, మరియు 280 మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు పొందారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాధాకృష్ణ, ప్రిన్సిపల్ నవీన్‌కుమార్ రెడ్డి, డీన్ హనుమంతు, ఏవో కేశవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

లాడ్జిల్లో అక్రమాలకు తావిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అనంతపురం డీఎస్పీ జి.వీర రాఘవరెడ్డి హెచ్చరించారు. ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాల మేరకు వన్‌టౌన్ సి.ఐ వి.రెడ్డెప్పతో కలిసి నగరంలోని పలు లాడ్జిలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. లాడ్జి నిర్వాహకులు, సిబ్బందితో డీఎస్పీ మాట్లాడారు. లాడ్జిల్లోని ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. అనుమానాస్పదులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా గట్టి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

ఉరవకొండలో వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

వజ్రకరూరు : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎస్పీ ఆదేశాల మేరకు ఉరవకొండలో అర్బన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ద్విచక్ర వాహనాలతోపాటు లగేజ్ వాహనాలు, కార్లు, లాడ్జిలు, ప్రధాన రెస్టారెంట్లు, హోటళ్లను క్షుణ్ణంగా తనిఖీలు చేసి సంబంధిత రికార్డులను పరిశీలించారు. వాహనదారులతోపాటు లాడ్జి, హోటల్ నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సమీపిస్తుండడంతో ఆధారాలు లేకుండా నగదు, విలువైన ఆభరణాలు వెంట తీసుకురావద్దని సూచించారు. రెస్టారెంట్, హోటల్లో నిబంధనలకు అతిక్రమించి నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎస్ఐ రాఘవేంద్రప్ప, కానిస్టేబుళ్లు హరి, రామాంజనేయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో లాడ్జిలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బెలుగుప్ప : మండలంలోని 26వ సెక్టార్‌తోపాటు జీడిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎంపిడిఒ సుబ్బరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విద్యుత్, తాగునీటి సౌకర్యం, ఫర్నిచర్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియా అధికారి దామోదరయ్య, అసిస్టెంట్ ఇంజనీరింగ్ శివారెడ్డి, విస్తరణాధికారి మాధవరెడ్డి, శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు ఎంటెక్ ఫలితాలు విడుదల

అనంతపురం : జెఎన్‌టియు పరిధిలో నిర్వహించిన ఎం.టెక్ 3వ సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఎం.టెక్ 1వ సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఎం.టెక్ 3వ సెమిస్టర్ (ఆర్17) సప్లిమెంటరీ, ఎం.టెక్ 2వ సెమిస్టర్ (ఆర్21), (ఆర్17) సప్లిమెంటరీ, ఎం.టెక్ 1వ సెమిస్టర్ (ఆర్17) సప్లిమెంటరీ పలితాలు, ప్రీ పిహెచ్‌డి వింటర్ సెషన్ పరీక్ష ఫలితాలను మంగళవారం విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ బి.చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. పరీక్ష పలితాల కోసం జెఎన్‌టియు వెబ్‌సైట్ www.jntua.ac.inను సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలి : సిపిఎం

వజ్రకరూరు : గ్యాస్ లీకేజ్ ప్రమాదంలో మృతి చెందిన యువతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షలు పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై పెద్దఎత్తున మంటలు చెలరేగి బాలిక సజీవ దహనమైంది. మరొకరికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.50 లక్షల నష్టపరిహారం అందించడంతోపాటు చికిత్స పొందుతున్న ఆమెకు ప్రభుత్వమే ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, ఎస్.కరీం, మల్లికార్జున, వీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రికి ఫ్రిడ్జ్ వితరణ

పామిడి : స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రికి పామిడికి చెందిన పెమ్మక ముకుందరెడ్డి కుమారుడు సంతోష్‌రెడ్డి మంగళవారం ఫ్రిజ్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు యల్లప్ప, శివకార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ ఎమర్జెన్సీ ఇంజక్షన్లు పెట్టుకోవడానికి రూ.13వేలు విలువజేసే ఫ్రిజ్‌ను వితరణ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ శివకుమారి, నర్సులు సత్యవాణి, మమత, సూపర్‌వైజర్ ఓబిలేసు, వైద్యసిబ్బంది, రిటైర్డ్ మేజర్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రిజ్‌ను అందజేస్తున్న సంతోష్‌రెడ్డి

కేంద్ర సాయుధ బలగాల కవాతు

అనంతపురం రూరల్ మండలాల్లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

అనంతపురం క్రైం : ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాల మేరకు రాప్తాడు యుపిఎస్ సిఐ మునిస్వామి ఆధ్వర్యంలో మంగళవారం సమస్యాత్మక గ్రామాలు ప్రసన్నాయపల్లి, రాప్తాడులో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఆయా గ్రామాల్లోని ప్రధాన రహదారులు, కాలనీల గుండా కవాతు కొనసాగింది. ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రజల్లో భరోసా కల్పించారు.

శింగనమల : ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి మంగళవారం కవాతు నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని కల్లుమడి, బండమీదపల్లి ఇరువెందు, శింగనమల, నాగులగుడ్డం గ్రామాల్లో కవాతు సాగింది. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిదంబరప్ప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శింగనమల మండలంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

అభివృద్ధి చేసిన 'తోపుదుర్తి'ని ఆశీర్వదించండి

ప్రజాశక్తి-ఆత్మకూరు

గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని తోపుదుర్తి శైలజారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాప్తాడు మండలం చిన్నయనగర్, ఆత్మకూరు మండలం సనపలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత చరిత్రలో ఎప్పుడు లేనివిధంగా పేద, బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. ముఖ్యంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా రాప్తాడు నియోజకవర్గం పూర్తిగా ప్రశాంతంగా ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రతిపక్ష పార్టీ చెందిన నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు అనేక సందర్భాల్లో చెప్పారని గుర్తు చేశారు. మళ్లీ అలాంటి పాలన రావాలంటే జగన్‌ను సిఎంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగుల భానుమతి, ఆర్టీసీ రీజినల్ ఛైర్‌పర్సన్ మంజుల, మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

ఇస్త్రీ చేస్తున్న తోపుదుర్తి శైలజారెడ్డి

ప్రభాకర్‌చౌదరికి అభినందనలు

శింగనమల : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరిని మంగళవారం అనంతపురంలో ఏపి పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూరి కలిసి అభినందనలు తెలిపారు. ప్రభాకర్‌చౌదరిని కలిసిన వారిలో ఏపి పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రతాప్‌నాయుడు, ఇస్మాయిల్, తదితరులు ఉన్నారు.

ప్రభాకర్‌చౌదరికి బొకే అందజేస్తున్న దేగల కృష్ణమూరి

ప్రజాశక్తి వార్తకు స్పందన

మండల పరిషత్ గదిని ఖాళీ చేయాలి

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన కాంప్లెక్స్‌లోని ఓ గదిలో అక్రమంగా కార్యాలయం ఏర్పాటు చేసుకున్న రాజేష్, ప్రతాప్‌రెడ్డికి ఎంపిడిఒ అల్లాబకాష్ మంగళవారం నోటీసులు జారీ చేశారు. మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన 8 వాణిజ్య గదులను జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ రమణారెడ్డి సోమవారం పరిశీలించగా వాణిజ్య గదుల్లో అక్రమంగా కార్యాలయాలు, వ్యాపారాలు నిర్వహిస్తుండడాన్ని గమనించి ఏడు గదులను సీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఓ గదిని మాత్రం సీజ్ చేయకుండా వదిలేశారు. ఈ విషయమై ప్రజాశక్తి పత్రికలో మంగళవారం 'దుర్గం మండల పరిషత్ గదులు సీజ్.. ఒక గదికి మినహాయింపు' అంటూ కథనం ప్రచురితమైంది. కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమంగా ఉపయోగించుకుంటున్న గదిని ఖాళీ చేయాలని ఎంపిడిఒ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన వాణిజ్య గదులను అధికారికంగా ఎవరికీ కేటాయించలేదన్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ నోటీస్ జారీ చేసి మూడు రోజుల గడువు ఇచ్చామన్నారు. గదిని ఖాళీ చేయని పక్షంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేస్తామని హెచ్చరించారు. మిగిలిన ఏడు గదుల షట్టర్లకు మండల పరిషత్ కార్యాలయం సంబంధించిన గదులను అధికారికంగా ఎవరికీ కేటాయించలేదని నోటీస్ కాగితం అతికించారు. ఎంపిడిఒ వెంట రంగనాయకులు, ఎఐ చిక్కన్న, సీనియర్ అసిస్టెంట్ రవిచంద్ర ఆజాద్, పంచాయతీ కార్యదర్శులు వేణు, అశోక్, బసవరాజు తదితరులు ఉన్నారు.

నోటీసు జారీ చేసిన ఎంపిడిఒ

రాజేష్‌కు నోటీస్ అందజేస్తున్న ఎంపిడిఒ అల్లాబకష్

అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలి

రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ : ఆర్‌ఒ రాంభూపాల్‌రెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

రేపటి నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం కానున్న నేపథ్యంలో నామినేషన్లు వేసేందుకు వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని ఆర్‌ఒ రాంభూపాల్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకూ నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గానికి చెందిన నామినేషన్లు సమర్పించే అభ్యర్థులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ సమర్పించవచ్చన్నారు. అభ్యర్థులు తమ వాహనాలను కార్యాలయం బయట ఉంచి నామినేషన్ వేసే అభ్యర్థితోపాటు మరో నలుగురు మాత్రమే కార్యాలయంలోకి రావాలన్నారు. ఎవరు పోటీచేసినా ఫారం 2-బి ద్వారా అన్ని వివరాలను సమర్పించాలన్నారు. ఇందులోని ప్రతికాలం పూరించాలన్నారు. ఏ ఒక్కటి వదిలేసినా ఆర్‌ఒ మళ్లీ అభ్యర్థికి నోటీసుల ద్వారా తెలియజేసి పూరించేలా చేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ సమయంలోనే ప్రమాణపత్రమూ దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థి వ్యక్తిగత ఆస్తులు, అప్పులు, కేసులు ఇతరత్రా వివరాలు పొందుపర్చాలన్నారు. అభ్యర్థి పేర ఇంటిపన్ను, కొళాయి టాక్స్, ఇలా ఏవైనా పన్నులు చెల్లించాల్సి ఉంటే అవేవీ బకాయిల్లేకుండా చూసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆంజనేయులు, డీఎస్పీ గంగయ్య పాల్గొన్నారు.


మహిళకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

కాంగ్రెస్‌తోనే బడుగుల అభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మదుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం విడపనకల్ మండల పరిధిలోని ఉండబండ, చీకలగురికి గ్రామాల్లో సిపిఎం నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు స్వార్థ రాజకీయాలు చేస్తూ రాష్ట్ర ప్రజలను నిట్టనిలువునా మోసం చేశాయన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలను భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, కాంగ్రెస్ నాయకులు అవినాష్‌రెడ్డి, రాయంపల్లి చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్‌కు ఓటేయాలి

అనంత వెంకటరామిరెడ్డి

ఓటర్లకు కరపత్రం అందజేస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అనంతపురం ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి కోరారు. మంగళవారం నగరంలోని నగరంలోని 7వ డివిజన్‌లో వైసిపి రీజినల్ డిప్యూటీ కోఆర్డినేటర్ రాగే పరుశురాం, కార్పొరేటర్ బండి నాగమణితో కలిసి 'ఇంటింటికీ వైసీపీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించామన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాల మీద సంక్షేమ పథకాలు అందేవని, కానీ నేడు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఐదేళ్లలో అనంతపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనించిందన్నారు. ఏకంగా రూ.1045 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ అభివద్ధి మరింతగా కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

షర్మిల పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

షర్మిల పర్యటన ఏర్పాట్లు పరిశీలన

నార్పల : పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పర్యటన ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈనెల 18న షర్మిల నార్పలకు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శైలజనాథ్ మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి చర్చించారు. ఇందులో భాగంగా రోడ్ షో ఎక్కడి నుంచి ఎక్కడి వరకూ ఉంటుంది.. సభ ఎక్కడ పెట్టాలి అనే దానిపై స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి

మహిళలకు కరపత్రాలు అందజేస్తున్న విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం కూడేరు మండలం అరవకూరు, పొడిచెరువు, బ్రాహ్మణపల్లి, గొట్టుకూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ప్రభుత్వ హయాంలోనే పైసా అవినీతి లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. పిల్లల చదువుకు భరోసా కల్పించిందన్నారు. సొంతింటి భాగ్యం దక్కిందన్నారు. చిరు వ్యాపారాలకు ఆర్థిక ఆసరా కల్పించిందంటూ వివరించారు. పేదల అభ్యున్నతి సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. కావున వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తేనే ఇప్పుడున్న సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి..: శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-పుట్లూరు

'వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా..' అంటూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని మడుగుపల్లి, ఎల్లుట్ల, జంగంరెడ్డిపేట, ఓబుళాపురం, దోసలేడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జెఆర్.పేట బాబు, బాలరంగయ్య, కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌నాయుడు, గోవర్ధన రాజు, రామమునిరెడ్డి, బి.రామచంద్రారెడ్డి, శివారెడ్డి, బ్రహ్మయ్య, రంగయ్య, శ్రీనివాసులు నాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, దస్తగిరి, రామచంద్రనాయుడు, జయచంద్రారెడ్డి, కె.రవికుమార్‌రెడ్డి, తాజ్, హరి, పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడిని ఓటు అభ్యర్థిన్న బండారు శ్రావణిశ్రీ

'కేశవ్' తనయుల విస్తృత ప్రచారం

వజ్రకరూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన తనయులు విక్రమసింహ, విజయసింహ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉరవకొండ మండల పరిధిలోని లత్తవరం, లత్తవరం తండా, రాకెట్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం అందజేస్తున్న పయ్యావుల కేశవ్ కొడుకు

ముమ్మరంగా టిడిపి ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులు, గ్రామీణ ప్రాంతాల్లో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం చెట్నేపల్లి, తురకపల్లి గ్రామాల్లో టిడిపి నాయకులు గుమ్మనూరు నారాయణ ఇంటింటికీ వెళ్లి టిడిపి ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే మున్సిపాలిటీలోని 24, 6వ వార్డుల్లో గుమ్మనూరు శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. 18వ వార్డులోని జంగాల కాలనీలో వార్డు టిడిపి ఇన్‌ఛార్జి ఎంకె.చౌదరి, నాయకులు కేశవనాయుడు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపిలో చేరారు. గుత్తి ఆర్ఎస్‌లో నాయీ బ్రాహ్మణులు టిడిపిలో చేరారు. టిడిపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తల పని చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణ లను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. నారా చంద్రబాబును సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి భరత్‌కుమార్, టిడిపి నాయకులు బోర్‌వెల్ నాగరాజు, న్యాయవాది సోమశేఖర్, కొనకొండ్ల సూరి, రామరాజు, చెన్నకేశవులు, పెద్దన్న, వెంకటేష్, బేల్దారి రాము, జనసేన నాయకులు సురేష్, చిన్న వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
బుధవారం 17
ఏప్రిల్ 2024

సామాన్యుల కేంద్రం కదిరి

ఎన్నికల ప్రస్థానం ప్రారంభం అయినప్పటి నుంచి కదిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎందరో నేతలు ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించారు. సాధారణ జీవనం సాగించి, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వారు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. కదిరి నుంచి ఎన్నికైన వారిలో ఒకరు శాసనసభాపతిగా, మరికొందరు మంత్రులుగా, విప్‌లుగా పని చేశారు. ప్రతి ఒక్కరూ వారి పాలనా కాలంలో నియోజక వర్గానికి ఎంతో కొంత చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. స్థానికులు, స్థానికేతరులు ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. టిడిపి ఆవిర్భావం వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇక్కడి నుంచి ఓటమి ఎరుగకుండా విజయం సాధించారు. టిడిపి ఆవిర్భావంతో కాంగ్రెస్ కోటలకు బీటలువారాయి.

ప్రజాశక్తి-కదిరి టౌన్

- ◆ అత్యధికంగా మైనార్టీలు గెలిచిన ప్రాంతం
- ◆ శాసనసభాపతి, మంత్రులుగా ప్రాతినిధ్యం
- ◆ రాజకీయ ఓనమాలు దిద్దిన నేతలు

కదిరి నియోజకవర్గ కేంద్రం

కదిరి నియోజకవర్గం 1952లో ఏర్పాటైంది. అప్పుడు జరిగిన మొదటి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా కుటాగుళ్లకు చెందిన కెవి.వేమారెడ్డి గెలుపొందారు. శాసనసభ స్పీకర్‌గానూ ఆయన పని చేశారు. 1955, 1967లో జరిగిన ఎన్నికల్లోనూ వేమారెడ్డి గెలుపొందారు. 1962లో నియోజకవర్గం ఎస్టీలకు రిజర్వుకావడంతో కమ్యూనిస్టు నాయకుడు గణేనాయక్‌పై నంబులపూలకుంట మండలం గోపాలపురం తండాకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి ఇస్లావత్ గోపాల్‌నాయక్ గెలుపొందారు. 1978లో జరిగిన ఎన్నికల్లో అప్పటికే కదిరి ప్రాంతంలో కమ్యూనిస్టు నేతగా పేరొందిన ఎన్ఎం.నిజాంవలీ కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు. టిడిపి ఆవిర్భావం వరకు కదిరి నియోజకవర్గం కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలిచింది.

టిడిపి ఆవిర్భావంతో మారిన సమీకరణలు

టిడిపి ఆవిర్భావంతో కదిరి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు మారాయి. నియోజకవర్గం నుంచి కె.వేమారెడ్డి, గోపాల్‌నాయక్, నిజాంవలీ, మహమ్మద్ షాకీర్, రామయ్య తదితర నాయకులు కాంగ్రెస్ పార్టీ తరపున వరుస విజయాలు సాధించారు. నందమూరి తారకరామారావు ప్రభంజనంతో కాంగ్రెస్ కోటలకు బీటలు వారాయి. 1983లో ఎన్టీఆర్ సారథ్యంలో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి రాజకీయ అనుభవం లేని

నిజాం వలీ, మాజీ మంత్రి

జౌళి వ్యాపారస్తుడు మహమ్మద్ షాకీర్ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ నేత నిజాంవలీని అత్యధిక మెజార్టీతో ఓడించారు. అప్పటి నుంచి టిడిపి అభ్యర్థులు వరుస విజయాలు సాధించారు. 1985లో సి.ఎ.రసూల్, 1994లో జొన్నా సూర్యనారాయణ టిడిపి తరపు గెలుపొందారు. 1989లో టిడిపిలో మంత్రిగా పనిచేసి కాంగ్రెస్‌లోకి వచ్చిన మహమ్మద్‌షాకీర్ ఎమ్మెల్యేగా గెలించారు. 1999లో ఎంఎస్.పార్థసారథి బిజెపి ఎమ్మెల్యేగా గెలిచారు. రాయలసీమలో బిజెపి నుంచి ఎన్నికైన ఏకైక ఎమ్మెల్యేగా ఆయన చరిత్ర సృష్టించారు. కదిరి ప్రాంతంలో నిజాంవలీని ప్రజలు ఎక్కువగా అభిమానించేవారు. అందుకే ఆయన పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. కదిరి రాజకీయాల్లో ఈయన పాత్ర మరచిపోలేనిదనే చెప్పాలి.

కదిరిలో 'కందికుంట' ప్రస్థానం

2004లో కందికుంట వెంకటప్రసాద్ మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ప్రధాన అనుచరునిగా కదిరి నియోజకవర్గం నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. ఆ ఎన్నికల్లో టిడిపి తరపున టిక్కెట్ ఆశించారు. అయితే అప్పటి రాజకీయ సమీకరణాల దృష్ట్యా పార్టీ టికెట్టు ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి రెండవ స్థానంలో నిలిచాడు. 2009 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఈయన భారీ మెజార్టీతో విజయం సాధించారు. 2014లో స్వల్ప మెజార్టీతో ఓటమిపాలయ్యారు. 2019లోనూ ఈయన టిడిపి అభ్యర్థిగా కదిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం 2014 ఎన్నికల్లోనూ టిడిపి తరపున ఎన్నికల బరిలో ఉన్నారు.

నియోకవర్గం అవిర్భావం నుంచి 2014 ఎన్నికల వరకు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన అభ్యర్థులు, ప్రత్యార్థుల వివరాలు...

సం.,	గెలిచిన అభ్యర్థి	పార్టీ	ఓట్లు	ప్రత్యర్థి	పార్టీ	ఓట్లు
1952	కెవి.వేమారెడ్డి	కాంగ్రెస్	19704	వై.పాపిరెడ్డి	ఇండిపెండెట్	14431
1955	,,	,,	20501	,,	సిపిఐ	9,439
1962	ఇ.గోపాల్‌నాయక్	,,	13427	గణేనాయక్	,,	12,351
1967	కెవి.వేమారెడ్డి	,,	22,235	ఎస్ఎ.రవూఫ్	సిపిఎం	9,138
1972	సి.నారాయరెడ్డి	ఇండి	25,544	కెవి.వేమారెడ్డి	కాంగ్రెస్	23,452
1978	నిజాంవలీ	కాంగ్రెస్	40,984	డి.రాజారెడ్డి	జనత	25,176
1983	మహమ్మద్‌షాకీర్	టిడిపి	42,545	నిజాంవలీ	కాంగ్రెస్	21,088
1985	సి.ఎ.రసూల్	,,	35,398	బి.వెంగమునిచౌదరి	ఇండి	24,470
1989	మహమ్మద్‌షాకీర్	కాంగ్రెస్	43,105	డి.రామిరెడ్డి,	,,	24,830
1994	జొన్నా సూర్యనారాయణ	టిడిపి	83,328	మహమ్మద్‌షాకీర్	కాంగ్రెస్	28,097
1999	ఎంఎస్ పార్థసారధి	బిజెపి	56,686	సి.ఎ.రసూల్	,,	46916
2004	జొన్నా రామయ్య	కాంగ్రెస్	48,104	కందికుంట ప్రసాద్	ఇండి	39,166
2009	కందికుంట	టిడిపి	72,308	బత్తల వెంకటరమణ	కాంగ్రెస్	57331
2014	అత్తార్ చాంద్‌బాషా	వైసిపి	81,639	కందికుంట వెంకట ప్రసాద్	టిడిపి	80671
2019	డాక్టర్ పివి. సిద్ధారెడ్డి	వైసిపి	1,02,432	కందికుంట వెంకట ప్రసాద్	టిడిపి	75189

ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం : టిడిపి

ప్రజాశక్తి - తనకల్లు

ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాభివృద్ధి శూన్యమని టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పార్థసారధి, కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. ఈ మేరకు వారు మంగళవారం మండల పరిధిలోని రాచినేపల్లి పంచాయతీలోని పాముదుర్తి వారి పల్లి, కాట్నేపల్లి, ఎస్సీ కాలనీ, బండ కాడపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి వైసిపి అరాచకాలను ప్రజలకు వివరించారు. టిడిపి రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తమను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తొట్లి రెడ్డి శేఖర్ రెడ్డి, నాయకులు బీగం శంకర్ నాయుడు, బడా రాజారెడ్డి,కావడి ప్రవీణ్ కుమార్, దినకర్ నాయుడు, గిరిధర్ నాయుడు, మధుకర్ నాయుడు, గంగప్ప నాయుడు, రవీంద్రారెడ్డి, రమణయ్య, మహబూబ్ బాషా తదితరులతో పాటు అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కందికుంట, పార్థసారథి, తదితరులు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : రఘువీరా

ప్రజాశక్తి - మడకశిర

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సిడబ్ల్యూసి మెంబర్, మాజీమంత్రి రఘువీరారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం అమరాపురం మండలంలోని వలస, తమ్మడేపల్లి, కాచికుంట, నడులుడం, శివరం తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్ గెలిస్తే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. హంద్రీనీవా కాలువ పనులను పూర్తి చేసి ప్రతి చెరువును నీటిని నింపడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్, పార్టీ మండల కన్వీనర్లు గురుమూర్తి, మండలపల్లి నాగరాజు, గౌడప్ప, నిద్రగట్ట శ్రీనివాస్, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుందాం : సిపిఎం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మధుసూదన్ రెడ్డి ని గెలిపించుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ కోరారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో సిపిఎం నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇంతియాజ్‌తో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్ , ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందన్నారు. అంబేద్కర్‌వాదులు, లౌకికవాదులు. ఎస్సీ ఎస్టీలు, ఓబీసీలు, ఆదివాసీలు, క్రైస్తవులు, ముస్లింలు బిజెపిని ఓడించాలని కోరుకుంటున్నారన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. బిజెపి హయాంలో సంపదన కొందరి చేతుల్లోనే పోగయిందన్నారు. ఇలాంటి మతోన్మాద పార్టీకి తోడుగా నిలుస్తున్న టిడిపి, జనసేన, వైసిపిలను కూడా వచ్చే ఎన్నికల్లో ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బ్యాల్ల అంజి, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటాం : పల్లె సింధూరరెడ్డి

ప్రజాశక్తి ఓబుళ దేవర చెరువు

నియోజకవర్గ ప్రజలకు పల్లె కుటుంబం అండగా ఉంటుందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి అన్నారు. ఒడిసి మండల పరిధిలోని. తిప్పేపల్లి పంచాయతీ పరిధిలోని,ఎస్సీ కాలనీ,బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, ఉంట్ల వారి పల్లి, జేరికుంటపల్లి గ్రామాలలో పల్లె సింధూరరెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ఇంటింటికి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, జాకీర్ అహ్మద్, నిజాం మండోజి ఆరిఫ్ ఖాన్, షాను, చాంద్ బాషా, షబ్బీర్, బోయపల్లి శివారెడ్డి, బోర్ రమణ, అంజినప్ప, కృష్ణమూర్తి, కంచి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం : పల్లె

పుట్టపర్తి రూరల్ : వైసిపిని వీడి టిడిపిలోకి చేరుతున్న నాయకులకు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం పుట్టపర్తి మండల పరిధిలోని బుగ్గ పల్లి గ్రామంలో పలువురిని టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుగ్గపల్లి గ్రామానికి చెందిన లాయర్ సుభాష్, రవిచంద్ర అమర్నాథ్, బాలాజీ నాయక్, చంటిబాబులకు టిడిపి కండువాలు వేసి పార్టీలకు ఆహ్వానించారు. వీరి చేరిక వలన పార్టీకి ఎంతో మేలు జరుగుతుందని మాజీ మంత్రి అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ విజయ్ కుమార్, నాయకులు పుల్లప్ప, శ్రీరామిరెడ్డి, శ్రీరామ్ నాయక్, నాగరాజు, మెహరాలి, అక్రమ్ భాష, కొట్లపల్లి కంసల నారాయణస్వామి, జగన్, రామయ్య, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి, మాజీ సర్పంచి పెద్దప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

18న నామినేషన్ : ఈనెల 18న పుట్టపర్తి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి నామినేషన్ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తరలిరావాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారని ఆరు మండలాల ,పుట్టపర్తి మున్సిపాలిటీకి చెందిన తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని వారు కోరారు.

ఓటును అభ్యర్థిస్తున్న పల్లె సింధూరరెడ్డి

బుక్కపట్నం : సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షురాలు సాకే యశోద రాయుడు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మారాల గ్రామపంచాయతీలో కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాల నుంచి కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెద్దన్న, నరసింహులు, మల్లికార్జున, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తీరు మారని చంద్రబాబుకు బుద్ధిచెబుదాం : మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - నంబులపూలకుంట

తీరు మార్చుకోని చంద్రబాబునాయుడుకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రాష్ట్ర మంత్రి, వైసిపి ఉమ్మడి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం మండల పరిధిలోని పెడబల్లి గ్రామంలో యువజన పారిశ్రామికవేత్త హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో రాష్ట్రంలో అనేకసంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. ప్రజలు ఎన్నిసార్లు బుద్ధి చెప్పినా చంద్రబాబులో మార్పురాదన్నారు. చంద్రబాబు మోసపుమాటలను రాష్ట్రప్రజలు నమ్మకూడదని కోరారు. టిడిపి, వైసిపి పాలనలోని వ్యత్యాసాలను ఈసందర్భంగా మంత్రి వివరించారు. అబద్ధపు హామీలతో మోసం చేసే చంద్రబాబుకు అవకాశం ఇస్తే రాష్ట్రం అంధకారమవుతుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి హిందూపురం పార్లమెంట్ ఎన్నికల ఇన్‌ఛార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, వైసిపిబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల వెంకటరమణ, మాజీ సమన్వయకర్త ఎస్ఎమ్‌డి ఇస్మాయిల్, లీగల్ సెల్ జోనల్ ఇన్‌ఛార్జి లింగాల లోకేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు సాధత్ అలీఖాన్, హిందూపురం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, స్థానిక వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గాండ్లపెంట: వైసిపి పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ బాషాను గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క వైసీపీ కుటుంబ సభ్యులకు ఉందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ వైసిపి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈసందర్భంగా మండల పరిధిలోని సోమయాజులపల్లి తోపల్లి కురుమామిడి గాండ్లపెంట తదితర గ్రామాల నుంచి 300 మంది వైసీపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా వైసిపి నాయకులు పూల శ్రీనివాసులు, వజ్ర భాస్కర్ రెడ్డి, ఎంపీపీ జగన్మోహన్, నాయకులు పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జి రవీంద్రారెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రి చేసుకుందామనిమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారం పర్యటనలో భాగంగా కదిరి నియోజకవర్గంలోని పలు మండలాల్లో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. కదిరిలోని అత్తర్ రెసిడెన్షియల్ దత్త ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో వైసీపీని గెలిపించే బాధ్యత నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్, జాతీయ బీసీ సంఘం నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన విజయభాస్కర్ : ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా కదిరి నియోజకవర్గానికి వచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎస్కే పాలకమండలి సభ్యులు కొమ్ము విజయభాస్కర్ రెడ్డి కలిశారు. యూనివర్సిటీ అభివద్ధిపై మంత్రితో చర్చించినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని రాజకీయ అంశాలను మంత్రి అడిగినట్లు పాలకమండలి సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో కొమ్ము సాయి, సీనియర్ న్యాయవాది సివి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.